# రాష్ట్ర కొత్త డిజిపిగా సివి ఆనంద్?

## ముగ్గురు పేర్లను సిఫారస్ చేసిన యుపిఎస్‌సి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రానికి పూర్తి స్థాయి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) నియామక ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) కమిటీ రాష్ట్రానికి డిజిపిగా నియమించేందుకు ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లను తెలంగాణ ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ఐదుగురు సీనియర్ ఐపిఎస్ అధికారుల పేర్లను కేంద్రానికి ప్రతిపాదించింది. దీన్ని పరిశీలించిన యూపిఎస్‌సి ఢిల్లీలో సమావేశమై ముగ్గురు అధికారులను షార్ట్‌లిస్ట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్యానెల్‌గా పంపింది. ఈ ముగ్గురిలో ఒకరిని ముఖ్యమంత్రి ఎంపిక చేసి రాష్ట్రానికి పూర్తి స్థాయి డిజిపిగా నియమించాల్సి ఉంటుంది. యుపిఎస్‌సి పంపిన షార్ట్‌లిస్టు రేసులో ప్రధానంగా సివి ఆనంద్ ముందంజలో ఉన్నారని సమాచారం. అదనంగా మరో ఇద్దరు మహిళా సీనియర్ ఐపిఎస్ అధికారులు శిఖాగోయల్, సౌమ్యామిశ్రలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. అయితే ప్రస్తుతం డిజిపిగా కొనసాగుతున్న బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్ 31న పదవీవరమణ పొందనున్నారు.ఇప్పటికే సుప్రీంకోర్టు డిజిపి నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడంతో యుపిఎస్‌సి ఈ ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుని త్వరలో కొత్త డిజిపిని ప్రకటించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ పోలీసు వ్యవస్థను మరింత సమర్థవంతంగా నడిపించే బాధ్యత కొత్త డిజిపిపై ఉండనుండటంతో ఈ నియామకంపై రాష్ట్రంలో ఆసక్తి నెలకొంది. అయితే యుపిఎస్‌సి పంపిన ముగ్గురు పేర్లలో పేర్లలో 1992 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన సివి ఆనంద్ సీనియర్‌గా ఉన్నారు. ఆ తరువాత 1994 బ్యాచ్‌కు చెందిన జైళ్ల శాఖ డిజి సౌమ్యామిశ్ర, 1995 బ్యాచ్‌కు చెందిన విజిలెన్స్ డిజి శిఖాగోయల్ ఉన్నారు. ఈ ముగ్గురిలో సివి ఆనంద్ సీనియర్‌గా ఉన్నారు. సివి ఆనంద్‌కు పదవీకాలం 2028 జూన్ 30 వరకు ఉండగా, సౌమ్యామిశ్ర పదవి కాలం 2027 డిసెంబర్ 31 వరకు శిక్షాగోయల్ పదవి కాలం 2029 మార్చి 31 వరకు ఉంది. అందరికంటే సీనియర్ అయిన సివి ఆనంద్‌కు డిజిపిగా అవకాశం ఇస్తే రెండేళ్లకుపైగా ఆ స్థానంలో కొనసాగే అవకాశాలు ఉన్నాయి. దీంతో పోలీసు శాఖలో సంస్కరణలు తెచ్చే అవకాశాలు,



సమయం సమృద్ధిగా ఉన్నాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో ఉన్న ఐపిఎస్ అధికారులలో అందరికన్నా సివి ఆనంద్ సీనియర్‌గా ఉన్నారు. ఆయన బ్యాచ్‌కు చెందిన వారందరు పదవీవిరమణ పొందారు.ఆ బ్యాచ్‌కు చెందిన వారిలో తెలంగాణలో ఒక్క సివి ఆనంద్ మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం సివి ఆనంద్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇదిలా వుండగా సివి ఆనంద్ పదవీవిరమణ పొందిన తరువాత కూడా శిఖాగోయల్ డిజిపిగా పదవి చేపట్టే అవకాశాలు కూడా లేకపోలేదు.

## మహిళా సాధికారతకు విద్య

# ఆత్మవిశ్వాసమే బలమైన ఆయుధాలు

### సనాతన ధర్మం పేరుతో మహిళల హక్కులను హరించే ప్రయత్నం : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళలు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటే సమాజంలోని అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తారని ఆయన అన్నారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు.స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టియూ) నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. మహిళలు లేనిది ఏ పోరాటం జరగలేదు విజయం సాధించలేదు అన్నారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేస్తూ, వారి హక్కులను హరించే ప్రయత్నం జరుగుతుందని, దీనిపై మహిళలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళ దినోత్సవం పండుగ కాదు హక్కుల దినంగా జరుపుకోవాలన్నారు. మహిళలు చదువుకునే అవకాశం లేకున్నా భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో సావిత్రి బాయి పూలే విద్యను నేర్చుకొని దేశానికి చదువుల తల్లీగా నిలిచిందని ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. మహిళల హక్కుల కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అదేవింగా శాసనమండలిలో మహిళా సమస్యలపై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ముఖ్యమైన ఆధారంగా నిలుస్తున్నారని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు,సామాజిక రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంకు మహిళ ఉపాధ్యక్షురాలు జి.ఉదయరాణి అధ్యక్షతన జరిగింది.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఏచూరి శైలజ,ఎంఈఓ కత్తుల అరుంధతి,కస్తూరి ఫౌండేషన్ వైస్ చైర్మన్ నివేదిత,జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తండు భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి రమేష్,పూర్వ అధ్యక్షుడు కొనకంచి వీరరాఘవులు, అసోసియేట్ అధ్యక్షుడు కె. దత్తేశ్వర్, ఎస్.కే. సమీన్, ప్రమీల, శ్రీలత, రేణుక, బి. రేణుకాదేవి, వీరనారాయణ, కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయినులు, మహిళలను ఘనంగా సన్మానించారు



### భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల జీవిత చరిత్ర

# పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

### ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.ఎ స్టాలిన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.ఎ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి 30వతేదీ వరకు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు. వారు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్ లో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి కార్యక్రమాల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎ స్టాలిన్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో చేర్చడంతో పాటు జయంతి, వర్ధంతిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ లు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లని,భగత్ సింగ్ కి భారతరత్న ఇవ్వడంతో పాటు వారి విగ్రహాలను హైదరాబాద్ కేంద్రంగా ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 12 తేది నుంచి 30వ తేది వరకు నిర్వహించనున్న మహనీయుల వర్ధంతి కార్యక్రమాల్లో విద్యార్థి, యువత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, గ్యార క్రాంతి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు గ్యార నరేష్, సి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారాక్వాట్ హెర్బిసైడ్ మందు రాష్ట్రంలో నిషేధించాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అత్యంత ప్రమాదకరమైన నిషేధిత పారాక్వాట్ హెర్బిసైడ్ మందును రాష్ట్రంలో నిషేధించేలా చర్యలు తీసుకోవాలని పలువురు తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్‌తో పాటు పలువురు డాక్టర్లు, నిపుణులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్‌లోని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో బుధవారం రైతు కమిషన్ చైర్మన్ ఎ.కోదండరెడ్డి ఆధ్వర్యంలో పారాక్వాట్ హెర్బిసైడ్ ప్రమాదకర ప్రభావాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, మెంబర్ సెక్రెటరీ గోపాల్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్, శాస్త్రవేత డా. పద్మజ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గీతా రెడ్డి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ నిపుణులు డా ఓ.పి. శర్మ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. కిషన్ , ఖమ్మం డిఎపిపి అధ్యక్షులు డా. సతీష్ నారాయణ చౌదరి, డిఎపిపి ఉపాధ్యక్షులు డా. రాకేష్ కుమార్ , వ్యవసాయ నిపుణులు సత్య సాయిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ గడ్డి మందు, కలుపు మందు రెండు ప్రమాదకరమే కూలీలా కొరత తో గత్యంతరం లేక చాలామంది అమాయక రైతులు వీటిని వాడుతున్నారన్నారు. ఈ మందు దుష్పలితాలపై రైతులు అవగాహన కల్పించడంతో పాటు నిషేదించేందుకు ఈ అసెంబ్లీ సమావేశంలో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కెవిఎన్ రెడ్డి మాట్లాడుతూ పారాక్వాట్ హెర్బిసైడ్ మందు వాడకం వల్ల వ్యవసాయ భూమిని మళ్లీ మాములు స్థితికి రావడానికి మూడేండ్లు పట్టిందన్నారు.ఈ మందును ఉత్పత్తి చేసే దేశాల్లో నిషేధించగా ఇతర దేశాల్లో అమ్ముతున్నారన్నారు. భవానీ రెడ్డిమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారాక్వాట్ నిషేదించేలా ఉద్యమించాలి సోషల్ మీడియా వేదికగా పోరాటం చేద్దామని, నిషేదించకపోయినా నిలువరిద్దామని, ఇందుకు అసెంబ్లీ లో చర్చకు వచ్చేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏడాది కాలంలో 200 మంది రైతులు గడ్డి మందు ప్రభావం తో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కెవిఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్యారాక్వాట్ నిషేదించాల్సిందేనని, గతంలో వర్షాకాలంలో ఆరుద్ర పురుగు కనిపించేది కానీ విషపూరితమైన గడ్డి మందు చల్లడం వల్ల క్రిమికీటకాలు కూడా కనుమరుగయ్యాయి భూమి కాలుష్యం అవుతోందన్నారు.

## ఆరోగ్య పరీక్షల అంశంలో అలసత్వం వద్దు

### మంత్రి దామోదర రాజనర్సింహ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక మహిళా సంఘ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలులో అలసత్వం వహించొద్దని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8న ప్రారంభమైన ఉమెన్ వెల్‌నెస్ కార్యక్రమ పురోగతి,వాటిఅమలు తీరుపైన ఆరోగ్యశాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులతో హైదరాబాద్‌లోని సచివాలయంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సిఇఒ ఉదయ్ కుమార్, సెర్ఫ్ సిఇఒ దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ పరీక్షల నిమ్మితం మహిళలను గ్రామాల నుంచి ఆస్పత్రులకు, ఆ తర్వాత తిరిగి వారిని ఇంటికి చేర్చే విధంగా వాహన సదుపాయాన్ని కల్పించాలని సూచించారు. ఒక షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని, స్క్రీనింగ్‌లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్టు గుర్తిస్తే వారికి తక్షణమే చికిత్స ప్రారంభించాలని ఆదేశించారు. స్క్రీనింగ్ జరిగే అన్ని ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లలో అవసరమైన మేరకు సిబ్బందిని అందుబాటులో ఉండాలని అన్నారు. మహిళల నుంచి రక్త నమూనాల సేకరణ మొదలుకొని.. వాటిని ల్యాబ్‌లకు చేర్చే వరకు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని,శాంపిల్స్ దెబ్బతినకుండా పక్కాగా కోల్ చైన్ ప్రోటోకాల్స్ అమలు చేయాలని తెలిపారు.



## పకడ్బందీగా జనగణన-2027

### ఒక్క హౌస్ హోల్డ్ కూడా మిస్ కావొద్దు

### సెన్సస్ డైరెక్టర్ భారతి హోళికేరి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జనగణన2027 అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ భారతి హోళికేరి స్పష్టం చేశారు. జనగణన2027లో ఎవరినీ వదలకుండా, డూప్లికేషన్ లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో సెన్సెస్2027 సర్వేపై ఛార్జీ సెన్సెస్ ఆఫీసర్లు, అదనపు ఛార్జీ సెన్సెస్ ఆఫీసర్లకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. సెన్సెస్ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ నిర్వహిస్తారని, రెండో దశలో జనాభా గణన చేపడతారని చెప్పారు. మొదటి దశ పకడ్బందీగా జరిగితే రెండో దశ సజావుగా సాగుతుందన్నారు. క్వాలిటీ సెన్సెస్ డేటా అభివృద్ధి ప్రణాళికలు, పాలసీల రూపకల్పనకు కీలకమని ఆమె స్పష్టం చేశారు. సర్వేలో సాంకేతికతకు ప్రాధాన్యం ఉన్నందున అధికారులు డిజిటల్ టూల్స్ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి సెన్సస్ కావడంతో దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ తమ పరిధిలో జరిగే జనగణనలో ఒక్క హౌస్ హోల్డ్ కూడా మిస్ కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో కుటుంబాల వాస్తవ స్థితిగతులు ప్రతిబింబించేలా డేటా సేకరణ జరగాలన్నారు.

# 18 నుంచి సింగరేణి పరిరక్షణకు బస్సు యాత్ర

### సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం - తారా స్థాయికి చేరిన అవినీతి

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సింగరేణి సంస్థలో బిఆర్‌ఎస్ హయంలో రాజకీయ జోక్యంతో మొదలైన అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో అవినీతి మరింత తారాస్థాయికి చేరిందని గుర్తింపు యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య విమర్శించారు. ఫలితంగా సింగరేణి సంస్థ మనుగడనే ప్రశ్నార్థకంగా మారుతున్న నేపథ్యంలో సంస్థను పరిరక్షించుకోవడమే లక్ష్యంగా గుర్తింపు యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి బస్సు యాత్ర చేపట్టి 30వ తేదీన సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆయన ప్రకటించారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు, వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడారు. సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కేంద్రం హైదరాబాద్ తర్వాత రాష్ట్రానికి సందపదను అందిస్తున్న సింగరేణి సంస్థలో చోటుచేసుకుంటున్న అవినీతి కారణంగా రానున్న ఒకటి రెండు నెలల్లో కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతోందన్నారు. సింగరేణిలో టెండర్లు గతంలో కోట్ చేసిన దాని కంటే కూడా తక్కువకే కేటాయింపులు ఉండేవని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఇటీవల రూ.500 కోట్ల మేరకు ఎక్కువ కోట్ చేసిన వారికి టెండర్లను కట్టబెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. దీనిని వ్యతిరేకించిన ఇద్దరు డైరెక్టర్లను ప్రభుత్వం తొలగించి వారికి అనుయాయులుగా ఉన్న వారిని నియమించుకున్నారని ఆయన తెలిపారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం సింగరేణికి రూ.21 వేల కోట్లు పెండింగ్ పెడితే , కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండేళ్లలో రూ.51 వేల కోట్ల బకాయిలు పెట్టిందన్నారు. తద్వారా సింగరేణి సంస్థ చిన్న యంత్రాలను కూడా కొనుగోలు చేయలేని పరిస్థితిలోకి నెట్టివేయబడిందని, దీనిని సాకుగా తీసుకుని చివరికి బొగ్గు వెలికితీసే పనులను సైతం ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందన్నారు. గతంలో 1.20 లక్షల మంది ఉన్న కార్మికుల సంఖ్య ప్రస్తుతం 40 వేలకు చేరిందని, ఇందులో నుంచి 8 వేల మంది కార్మికులను తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ కార్మికులను చైతన్యవంతం చేసేందుకు బస్సు జాతాను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 13న 'మూసీ ఇన్‌వైట్'

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డిసిఎల్) ఆధ్వర్యంలో ఈనెల 13న హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో 'మూసీ ఇన్‌వైట్' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేదిక ద్వారా మూసీ పునరుజ్జీవనం, స్వచ్ఛమైన నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ, నది తీరాల అభివృద్ధి, ప్రజోప్రయోగ మౌలిక వసతుల ఏర్పాటు వంటి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. అలాగే మూసీ నది పునరుద్ధరణపై ప్రభుత్వ ఆలోచనలు, భవిష్యత్తు ప్రణాళికలు, హైదరాబాద్ భవిష్యత్తు నగర అభివృద్ధికి చెందిన ప్రణాళికలపైన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను కూడా వెల్లడించనున్నారు. కాగా మూసీ నది పునరుజ్జీవనం, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదిత ప్రణాళికలను ఈ వేదికపై ఆవిష్కరించనుంది. హైదరాబాద్ నగరంతో చారిత్రాత్మక అనుబంధాన్ని పెనవేసుకున్న మూసీ నది ఆనాటి పరిస్థితులు, ఇప్పటి దుస్థితిని నగరానికి పొంచి ఉన్న ముప్పును విశ్లేషించడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను కూడా ఈ వేదిక ద్వారా వెల్లడికానుంది. ఈ కార్యక్రమానికి ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, మేధావులు, పర్యావరణ నిపుణులు, అర్బన్ ప్లానర్లు, ఆర్కిటెక్టులు, వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులను కూడా ఆహ్వానించారు. అలాగే క్రెడాయ్, సిఐఐ, ఫిక్కి, మీడియా ప్రతినిధులు, విదేశి దౌత్యవేత్తలు పాల్గొననున్నారు. అయితే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.



## దీక్ష విరమించిన కవిత, విశారదన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఖమ్మం వెలుగుమట్ల బాధితుల ఇళ్లు కూల్చేసిన ప్రాంతంలోనే ఇండ్ల స్థలాలను కేటాయించి, ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను వారు సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విరమించారు. వారికి రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఇండ్లు కూల్చేసిన వారికే ఆ స్థలాలకు యజమానులుగా పేర్కొంటు ప్రభుత్వం టోకెన్లు జారీ చేయడంతో దీక్ష విరమించినట్టు కల్వకుంట్ల కవిత, విశారదన్ మహారాజ్ వెల్లడించారు. అర్హులైన పేదల ఇళ్లు కూల్చిన అధికారులపై ముందు కేసు నమోదు చేయాలని కవిత డిమాండ్ చేశారు. లే అవుట్ తీసి ప్రతి కుటుంబానికి ప్రాపర్టీ ఎక్కుడుందో చూపించాలన్నారు. తమ పోరాటానికి ప్రస్తుతం విరామం మాత్రమేనని, బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని వారు తెలిపారు.

## బాల్క సుమన్‌పై కేసు రద్దు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** చెన్నూరు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారంటూ బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, చెన్నూరు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ముల్లా రాజిరెడ్డిపై నమోదు చేసిన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. చెన్నూరు అంబేద్కర్ చౌక్ వద్ద అనుమతి లేకుండా ధర్నా నిర్వహించారని చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మండల వ్యవసాయ అధికారి కె.యామిని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు అయినప్పటికీ అలాంటి ఫిర్యాదు చేయడానికి ఆ అధికారికి చట్టపరమైన అధికారం లేదని జస్టిస్ కె.సుజన పేర్కొంటూ కేసును రద్దు చేశారు.

## టిఎస్‌సెట్ ఫలితాలపై అప్పీల్ కొట్టివేత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** : టిఎస్‌సెట్ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలన్న విజ్ఞప్తిని తిరస్కరించిన సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. వి.శరణ్యతో పాటు మరో ముగ్గురు దాఖలు చేసిన అప్పీల్‌ను చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. 2024 సెప్టెంబరులో జరిగిన టిఎస్‌సెట్ పరీక్షలో 29 ప్రశ్నలు లోపభూయిష్టమని పేర్కొంటూ ఫలితాలు, నియామక ప్రక్రియ నిలిపివేయాలని పిటిషన్ వేశారు. అయితే గడువు ముగిసిన తరువాత పిటిషన్ దాఖలైనందున సింగిల్ జడ్జి నిర్ణయం సరైందని బెంచ్ పేర్కొంది.

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తొలి ఫలితం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** : రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల కౌంటింగ్‌లో మొదటి ఫలితం వెలువడింది. టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ తొలి సభ్యుడిగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 23 మంది సభ్యుల ఎంపికకు నిర్వహించిన ఎన్నికల్లో 203 మంది పోటీ చేశారు. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో ఎవరూ గెలవకపోవడంతో రెండో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపులో 870 మొదటి, 215 రెండో ప్రాధాన్యతా ఓట్లతో 1085 ఓట్లు సాధించి అశోక్‌గౌడ్ విజయం సాధించారు.

# త్వరలోనే ఎస్‌టిలకు నామినెటెడ్ పదవులు

### మహేష్ కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** త్వరలోనే ఎస్‌టి సమాజానికి మెజార్టీ సంఖ్యలో నామినెటెడ్ పదవులు ఇవ్వబోతున్నామని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం,సమాన అవకాశాల సాధనలో ఆదివాసి సమాజం కీలక భాగస్వామ్యం కావాలన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరా భవన్‌లో ఆదివాసీ కాంగ్రెస్ చైర్మెన్ , ఎంఎల్‌సి శంకర్ నాయక్ అధ్యక్షతన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి మహేష్ కుమార్‌గౌడ్‌తో పాటు ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్,ఎంఎల్‌ఎ విక్రాంత్ బూర్య, ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎంఎల్‌సి అద్దంకి దయాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు కలిపి 70 శాతం మందిని డిసిసి అధ్యక్షులుగా నియమించామని, ఇందులో ఐదుగురు ఎస్‌టి నాయకులకు డిసిసి అధ్యక్ష పదవులు ఇచ్చామని వివరించారు. ఆదివాసిలఅభివృద్ధి, అటవీ హక్కులు, భూమి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. లంబాడీలు ఎక్కువగా ఉన్న తన స్వగ్రామంలో పాఠశాల నిర్మాణానికి తన 11 ఎకరాల భూమిని ఇచ్చానని గుర్తు చేశారు. ఆదివాసి యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.



**ఏజెన్సీ ప్రాంతాలపై కార్పొరేట్ల దాడి...:సీతక్క**

మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాలపైన కార్పొరేట్లు దాడి చేస్తున్నారని, మైనింగ్ పేరుతో అటవీ సంపదను, కొండలను, గుట్టలను కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగిస్తోందని, బిజెపి ప్రభుత్వ ప్రోద్బలంతో అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు తమ వనరులను, అడవులను దోచుకుంటున్నాయని ఆరోపించారు. దీనిని అందరూ కలిసి ఐక్యంగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకు ఎస్‌టి సామాజిక వర్గ ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. 5,6 వ షెడ్యూల్, పిస చట్టాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ఎస్‌టిలకు రక్షణ కవచంగా నిలిచిందని గుర్తు చేశారు. ఆదివాసి,గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని అన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి పాలనలో ఎస్‌టిలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాలపైన దాడులు చేశారని, చట్టాలను ఉల్లంఘించారని, సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారని సీతక్క మండిపడ్డారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఏకలవ్య, సేవలాల్, కొమురం భీం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్టు వివరించారు.

## విగ్రహాల ఏర్పాటుకు వ్యతిరేకం

### మహాత్మా గాంధీ మనువడు తుషార్ గాంధీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ''విగ్రహాల ఏర్పాటుకు తాను సూత్రప్రాయంగా తాను వ్యతిరేకం. మహాత్మా గాంధీ విగ్రహాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని తాను భావిస్తున్నాను. మహాత్మా గాంధీ ఆలోచనలు ప్రజల హృ దయాలలో ఉన్నప్పుడే వాటికి అర్థం ఉంటుంది. కేవలం విగ్రహాలు ఏర్పాటు చేయడం మనకు ప్రేరణ ఇవ్వబోదని, అందుకే తాను విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకిస్తాను'' అని మహాత్మా గాంధీ మనువడు తుషార్ గాంధీ చెప్పారు. ఈ కారణం వల్లనే ప్రపంచంలో ఎక్కడ విగ్రహాలు ఏర్పాటు చేసిన వాటిని తాను వ్యతిరేకించానని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో గాంధీ సరోవర్ ఏర్పాటు విషయంలో ప్రజలు చురుకుగా ఉండి తమ స్వరం వినిపిస్తున్నారని, ఇప్పుడైనా ప్రజలు కోరుకోకపోయినా ప్రభుత్వం తన ఇష్ట ప్రకారం నిర్ణయాలు తీసుకుని తప్పించు కోలేమని గ్రహిస్తుందని భావిస్తున్నానని ఆయన తెలిపారు. హైదరాబాద్ బాపూఘాట్‌లో మహాత్మా గాంధీ విగ్ర ఏర్పాటుపై బుధవారం తుషార్ గాంధీ ఒక వీడియో సందేశం విడుదల చేశారు. విగ్రహాల ఏర్పాటుపై తాను మాట్లాడినంత మాత్రాన సమస్య పరిష్కారం అవుతుందని ప్రజలు భావించవద్దని, హైదరాబాద్‌లోని ప్రజలు క్రియాశీలకంగా ఉన్నప్పుడే పాలకులు వారు లేవనెత్తిన అంశాలపై ఆలోచిస్తారని ఆయన స్పష్టం చేశారు. దేశంలో, రాష్ట్రంలో ఏ పని చేసినా అది ప్రజల అంగీకారం, సహకారంతో జరగాలనేది ప్రజాస్వామ్య మౌలిక సూత్రమన్నారు. అయితే అధికారంలోకి రాకముందు నాయకులు ప్రజల మాట వినే మాదిరిగానే ఉం టారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారు వినడం మానేస్తారని, ఇది దేశంలోని ప్రభుత్వాలలో ఎప్పటి నుంచో కనిపిస్తున్న ఒక సాధారణ విధానమని, అది కాంగ్రెస్ పార్టీ అయినా లేదా ఇతర ఏ ప్రతిపక్ష పార్టీ అయినా ఇదే పరిస్థితి అని, ఈ విధానం భారతదేశ ప్రజాస్వామ్యంలో అతి పెద్ద విఫలమన్నారు. నాయకులు తాము పాలకులమని, పాలించడం తమ హక్కు అని భావిస్తారని తుషార్ గాంధీ తన సందేశంలో పేర్కొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై అవగాహన

అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** రెవెన్యూ సమస్యలపై అవగాహన ఉండాలని అదనపు కల్లెక్టర్ చంద్రారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 99రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక పాలన కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి కార్యాలయాల పనితీరును పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యవసాయ, తహసీల్దార్ కార్యాలయాల సమీపంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆఫీస్‌లోని గదులను సున్నం లేదా రంగులతో అలంకరించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ అనంతరెడ్డి, తహసీల్దార్ సునిత, ఎడిఎ సుజాత, రెవిన్యూ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## కాలనీవాసులకు అండగా ఉంటా

ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ప్రజా పక్షం/హయత్ నగర్ :** ప్రభాత్ నగర్ కాలనీ వాసులకు అండగా ఉంటానని ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి తెలిపారు. బుధవారం చైతన్య పురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ కాలనీలోని మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్ పోలీస్ స్టేషన్ కి ఇవొద్దని కాలనీవాసులంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఆ కాలనీవాసుల వినతిమేరకు బుదవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు డి .సుధీర్ రెడ్డి అక్కడికి చేరుకొని వారికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్లు నరసింహగుప్త, విట్టల్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రభాత్ నగర్ కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి, గట్టు శ్రీను, రమణారెడ్డి, రామారావు, రాజేష్, నాగేందర్, బాలరాజు, విద్యా సాగర్, నరసింహారావు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి

ఎంపిడిఓ రాధరాణి...



**ప్రజాపక్షం/యాచారం :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా తమ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొవాలని ఎంపిడిఓ రాధరాణి తెలిపారు. బుధవారం యాచారం మండల పరిధిలోని అయ్యవారి గూడ గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యాన్ని ఎప్పటి కప్పుడు మెరుగు పర్చాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. డంపింగ్ యార్డుల్లో తడిపోడి చెత్తను వేరు చేయాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేదించాలన్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండి పోకుండా సకాలంలో నీటిని పోయాలన్నారు. మొక్కలు ఎండిపోతే తగిన చర్యలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిఓ తిరుపతయ్య, గ్రామసర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్, ఉప సర్పంచ్ కిషన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి, వార్డుసభ్యులుపాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించారు. మంగళవారం రాత్రి హైద్రాబాద్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కాశీనాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సిఎం సలహాదారుగా ఉన్న వేం నరేందర్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.

## అధికారుల తీరు అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల ప్రజలకు జరిగిన అన్యాయంపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారి పట్ల ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరు అ ప్రజాస్వామికమైందని కప్పాటి పాండురంగారెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కె శివశంకర్‌లు అన్నారు. బుధవారం ఈ విషయంపై జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ ని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి,జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కె,శివశంకర్‌లు కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో రయకంటి జగన్, అన్నబోయిన శ్రీశైలం, విజయ భార్గవ రెడ్డి, సిహెచ్ వీరేష్ ప్రకాశ్‌తో పాటు జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యాత ప్రమాణాలు పాటించాలి

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** బిటి రోడ్డు పనుల్లో నాణ్యాత ప్రమాణాలు పాటిస్తూ, కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని తాజా, మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బుధవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో జరుగుతున్న బిటి రోడ్డు పనులను ఆయన కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామారావు, వర్క్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## మెరిసిన కొత్తపేట క్రీడా రత్నాలు

**ప్రజాపక్షం/కేశంపేట:** క్రీడాపోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపి విజయం సాధించి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని ఎంఇఓ చంద్రశేఖర్ వివరించారు. బుధవారం మండల పరిధిలోకి కొత్తపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా అభినంధించారు. ఈ సందర్భంగా ఎంఇఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ కొత్తపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటి విజయం సాధించినట్లు తెలిపారు. మంగళవారం హైద్రాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో రంగారెడ్డి జిల్లా లోని 41 ప్రాథమిక పాఠశాలలకు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాన్ని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినంధించారు. పోటీలకు సహకరించిన కోచ్ జి.నరేష్, పిడియు గౌరీ ప్రత్యేకంగా అభినంధించారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు





సిఎంసి కమిషనర్ సృజన

చింతల్ సర్కిల్‌లో ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్ సృజన బుధవారం కుత్బుల్లాపూర్ జోన్‌లో విస్తృతంగా పర్యటించారు. చింతల్ సర్కిల్ పరిధిలో ఆకస్మిక పర్యటన చేపట్టారు. గాంధీనగర్ ప్రాంతంలో పర్యటించిన ఆమె, క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా కమిషనర్ ప్రతి ఇంటికీ వెళ్లి, సాట్ వాహనాల ద్వారా 100 శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని గృహవాసులను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ విధానంపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు.

### నిర్లక్ష్యం వహిస్తే వాహనాల సీజ్..

తనిఖీ సమయంలో సాట్ వాహనాల హాజరుపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. 'డ్రైవర్లు ప్రతిరోజూ విధులకు హాజరు కావాలి. ఒకవేళ ఎవరైనా నిర్లక్ష్యం వహించి ఇంటింటికీ చెత్త సేకరణ చేయకపోతే, వెంటనే ఆ వాహనాలను సీజ్ చేయాలి. వాటి బాధ్యతను వేరొక డ్రైవర్‌కు అప్పగించాలి' అని అధికారులను ఆమే ఆదేశించారు.

### వ్యాపార సంస్థలకు హెచ్చరిక..

మొత్తం వీధిని కాలినడకన పరిశీలించిన కమిషనర్, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. ప్రతి దుకాణం వద్ద ట్విన్ బిన్స్‌ను తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని పక్షంలో భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఎస్ఎఫ్ఎపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

### ఐలా అధికారులకు సూచనలు..

ఐలా పరిధిలోకి వచ్చే రహదారులపై పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండటాన్ని కమిషనర్ గుర్తించారు. సెంట్రల్ మీడియంలలో చెత్త పేరుకుపోవడం, జివిపిలను సమయానికి తొలగించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఇఫ్తార్ విందుతో సోదరభావం

ఎంఎస్‌ఎంయు అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగరంలోని జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ అదిల్ షరీఫ్ (వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు ఐఎన్‌టియుసి) ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవ రెడ్డి, గౌరవ అతిథులుగా జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐఎల్‌ఓ గవర్నింగ్ బాడీ సభ్యులు జి. సత్యజీత్ రెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, చిన్నా శ్రీశైలం యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదిల్ షరీఫ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు కేవలం ఉపవాసం విరమించడం మాత్రమే కాదని, ఇది కులమతాలకు అతీతంగా ప్రేమ, సోదర భావం, ఐక్యతను చాటిచెప్పే గొప్ప వేదిక అన్నారు. రంజాన్ మాసం ఓర్పు, కృతజ్ఞత, తోటివారికి సహాయం చేయాలనే విలువలను నేర్పుతుందన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, రెవెన్యూ సిబ్బంది, ఆరోగ్య, రవాణా విభాగాల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రంజాన్, బోనాలు వంటి పండుగల సమయంలో ఉద్యోగుల కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఎవిఎస్ గాంధీ, ఎం. మోసెస్, ఎల్. మెర్సి, కె.శివకుమార్ పాల్గొన్నారు.



## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం:** వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లింగంపల్లి, తాళ్ళపల్లి గూడ, చిత్తాపూర్, జాపాల్, మంచాల్ గ్రామాలలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించి అభివృద్ధి, శంకుస్థాపన చేశారు. అనంతరం మంచాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల్లో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేసి ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు అలసత్వం వీడాలని సూచించారు. అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో కాకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు గుర్తించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యా రుణాల పంపిణీలో జిల్లా పురోగతి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** జిల్లా వ్యాప్తంగా బ్యాంకింగ్ కార్యకలాపాల పురోగతి, వివిధ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలును సమీక్షించడానికి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచనల మేరకు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డిఎం) రంగారెడ్డి జిల్లాకు చెందిన జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు, జిల్లా పరిపాలన, ఆర్‌బిఐ అండ్ నాబార్డ్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో వివిధ రుణ పథకాలపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ అడ్వాన్సులు, ఎంఎస్ఎంఇ అడ్వాన్సులు, విద్యా రుణాల పంపిణీల కింద పురోగతిని చేపట్టారు. ఎంఎస్ఎం యూనిట్లు, విద్యార్థులకు క్రెడిట్‌ను అందించడంలో ఎదురయ్యే సమస్యలను వివరంగా చర్చించారు. క్రెడిట్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికి, అర్హత కలిగిన రుణాల సకాలంలో మంజూరు, పంపిణీని నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని బ్యాంకులకు సూచించారు. జిల్లాలో ఆర్థిక చేరికను పెంచడానికి, ఆర్థిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి బ్యాంకుల తో పాటు ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయ ప్రయత్నాలను చైర్మన్ వెల్లడించారు. రుణ ప్రాసెసింగ్‌ను క్రమబద్ధీకరించడానికి, కెడిట్ డెలివరీలో అడ్డంకులను పరిష్కరించడానికి చర్యలపై చర్చించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా సంభావ్య క్రెడిట్ ప్రణాళికను సమావేశంలో ఆవిష్కరించారు.

# కడుప్పు నొప్పితో అసుపత్రికి వస్తే.. శవం ఇచ్చారు

ప్రైవేటు అసుపత్రులపై చర్యలు తీసుకోవాలని

మృతురాలు బంధువుల ఆందోళన

వనస్థలిపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఘటన




**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** కడుప్పు నొప్పి భరించలేక, చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లితే.. ఒక మహిళా ప్రాణాలు తీసి శవంను అప్పిటించిన బుధవారం సంఘటన వనస్థలిపురంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురంలోని సంపూర్ణ థీయేటర్ వెనుక, కమలానగర్ కాలనీలో నివాసం ఉంపటున్న వల్లప్పు రాణి(40), సొంత ఊరు, నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం, మదనాపురం, మాల్‌కు చెందిన వారు బతుకుదెరువు కోసం వలస వచ్చారు. భర్త నాలుగు సంవత్సరాల క్రితం మరణించడంతో ఒక అమ్మయి, కుమారుడుతో కలిసి రాణి కమలానగర్‌లో నివసిస్తుంది. రైతు బజార్‌లోని కురగాయల మార్కెట్‌లో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తుంది. గత రెండు నెలల నుంచి ఆమెకు కడుప్పు నొప్పి ఎక్కువ కావడంతో హుడా సాయి నగర్ వద్ద తన్విత స్కానింగ్ సెంటర్‌లో స్కానింగ్ చేయించుకొగా ఆమె గర్భాశయంలో ఒక ముద్ద ఏర్పడిందని, ఆమెకు శస్త్రచికిత్స చేయించాలని వైద్యులు తెలిపారు. ఈ మేరకు శస్త్ర చికిత్స కోసం గురు ద్వార్ రోడ్డులోని హయగ్రీవ ఆసుపత్రికి వెళ్లాగా ఆమె శస్త్రచికిత్స మంగళవారం చేయగా, బుధవారం ఉదయం వెంటనే ఆమెకు లిఫ్టులో నడిపించుకుంటు వస్తున్న తరుణంలో ఆమె లిఫ్టులోనే కుప్పకూలింది. హటాహుటిన మెరుగైన చికిత్స కోసం ఎల్‌బి నగర్ కామినేని హస్పిటల్‌కు తరలించగా డ్యూటీ డాక్టర్ చూసిన ఆమెకు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. వెంటనే మృతిదేహంను హయగ్రీవ హాస్పిటల్ ఎదుట ఆమె కుమారుడు కుమారుడు శివకుమార్, బంధుమిత్రులు తీసుకోచ్చి ఆందోళన చేశారు. స్థానిక వనస్థలిపురం పోలీసులు ఘటన స్థలంకు చేరుకున్నారు. బంధవులు హాస్పిటల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆందోళన చేశారు. వైద్యం రాని డాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఆసుపత్రిని సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాణి కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమింప చేసేదే లేదన్నారు. పోలీసులు జోక్యం చేసుకుని రాణి కుటుంబానికి న్యాయం చేస్తామని తెలపడంతో ఆమె కుమారుడు శివ కుమార్ ఫిర్యాదు మేరకు వనస్థలిపురం ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం లక్ష్యం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గ్రామీణ పేదలకు సొంతింటి కల నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో లబ్దిదారు మంజుల నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేయించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబం సొంతింటిలో నివాసం ఉండాలన్నదే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ ఎంసి రాజు, ఉప సర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు మిరాజ్, మాధవి, దీపిక, మమత, మల్లేష్ యాదవ్, బాలమణి, సాయిరాం, శశాంక్, గ్రామస్తులు రమేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# అడ్డగోలుగా బహుళ అంతస్థుల భవనాలు

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో

అడ్డు, అదుపు లేని అక్రమ నిర్మాణాలు

ఇస్టానుసారంగా వ్యవహరిస్తున్న

చైన్‌మెన్లు, అధికారులు

అవినీతి అధికారులపై చర్యలు

తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి సర్కిల్ పరధీలోని శ్రీరామ్‌నగర్, గచ్చిబౌలి, వినాయక నగర్, నల్లగండ్ల, రాఘవేంద్రకాలనీ, రాజరాజేశ్వరి నగర్ కాలనీలలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జి+1, జి+2 ల పర్మిషన్ తీసుకొని జి+6, జి+7 అదనపు అక్రమ బహుళ అంతస్థులను నిర్మిస్తున్న తమకు అందవలసిన ముదుపులు అందిస్తే అక్రమంగా ఎన్ని అంతస్థులు నిర్మించిన, కళ్ళముందే ఎన్ని బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అవైపు కన్నేత్తి చూడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఎన్ని సార్లు ఫిర్యాధులు అందించిన వాటిని చెత్త బుట్టలకు పరిమితం చేసి నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకొవాలని, అవినీతి నిరోధక శాఖ, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ అవినీతి అధికారులపై చర్యలు తీసుకొవాలని పలువురు ప్రజా సంఘాలు కోరుతున్నారు. అధికారులతో పాలు శేరిలింగంపల్లి చైన్‌మెన్ ఇస్టానుసారంగా వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుంటున్నాడని, టిపిఎస్, ఎసిపి, డిప్యూటీ కమిషనర్‌లు తమకు మామ్ముళ్ళు అందినవాటి జోలికి వెళ్ళకుండా ఎవరైతే తమకు ముడుపులు అందించారో వారు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై మాత్రం చర్యలు తీసుకుంటున్నారని శ్రీరామ్‌నగర్ ఎ బ్లాక్, బి బ్లాక్ వాసులు తెలుపుచున్నారు. శ్రీరామ్‌నగర్ మెయిన్ రోడ్డులో కేవలం వంద గజాలలో ఏడు అంతస్థులు నిర్మించిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే నిర్మాణదారుని వద్ద అధికారులు ఎ విధంగా లాలుచి పడినారో అర్థం చేసుకొవచ్చునని, అదే విధంగా శ్రీరామ్ నగర్ ఎ బ్లాక్, బి బ్లాక్, సి బ్లాక్, గచ్చిబౌలి, నల్లగండ్ల, రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీలలో 7నుంచి 8 అంతస్థుల అక్రమ నిర్మాణాలు చెపడుతున్న అటు వైపు కన్నేతి చూడడం లేదని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొవలని సర్కిల్ వాసులు ఎన్ని సార్లు ఫిర్యాధులు అందించిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గాని, ఎసిపిగాని పట్టించుకోవడం లేదని, అవినీతి అధికారులపై విజిలెన్స్ అధికారులు, సైబారాబాద్ మున్సిపల్ కమీషనర్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్లు చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలపై కేసులు నమోదు చేయాలని సర్కిల్ వాసులు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.










## నాలా పనులు చేపట్టాలిః క్యాసం రాజ్యలక్ష్మి

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** వినాయకనగర్ డివిజన్‌లోని సూర్యనగర్ ప్రాంతంలో ఎస్ఎన్‌డిపి కింద నాలా పనులు చేపట్టాలని మాజీ కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు ఆమె బిజెపి శ్రేణులు నర్సింగ రావు, మంగేష్‌కుమార్, ఓం ప్రకాష్‌లతో కల్సి జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందచేసారు. దీంతోపాటు సంతోషిమా గుడినుండి నల్ల పోచమ్మ ఆలయం వరకు సిసి రోడ్డు వేయాల న్నారు. బండ చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని, దోమల బెడద నివారించటానికి సివరేజి ట్రీట్మెంట్ ప్లాంటు నెలకొల్పాలన్నారు.



## ఘనంగా ఇఫ్తార్ కార్యక్రమం

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట 126 డివిజన్ మగ్ధూమ్‌నగర్ రింగ్ బస్తీ నూరాణి మజీద్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొలుకుల జైహింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నెల రోజులపాటు అల్లాను కొలుస్తూ, ఉప వాసాలు చేస్తూ, అత్యంత నిష్ఠతో నిర్వహించే ఉపవాస దీక్షలు అని అన్నారు. ఈ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ మైనార్టీ అధ్యక్షులు ఆజం, నాయకులు మహమూద్, నవాబ్, ఖయ్యూం, ఖాసిం, తహర్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ సంఘం కార్యాలయంలో మంటలు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** ఇసిఐఎల్ సమీపంలోని సౌత్ కమలానగర్ కాలనీ సంక్షే మ సంఘ కార్యాలయంలో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించక పోయినా రూ 8 లక్షల మేరకు ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ సంఘటన విషయం తెలియగానే అందిన సమాచారంతో కాలనీ సంక్షేమ సంఘ ప్రతి నిధులతో పాటు అగ్ని మాపక దళ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

ఈ ప్రమాదం పట్ల కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కొంత మందిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసారు. కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ తాము మధ్యాహ్నం 12.30 గంటల వరకు అసోసియేషన్ సంబంధించి సమావేశం నిర్వహించుకొని తమ ఇళ్లకు వెళ్లిన మూడు గంటల సమయంలో కార్యాలయ భవనంలో మంట లంటుకొన్నాయని తెలియటంతో అక్కడికి వెళ్లి ముందుగా విద్యుత్ సరఫరా నిలిపేసి నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తెచ్చే యత్నం చేసామన్నారు. దీంతో పాటు అగ్ని మాపక దళ సిబ్బంది సమయానికి చేరుకొని మంటలను అదుపు చేసారన్నారు. కాలనీకి సంబంధించి కొంత మందితో ఉన్న విభే దాల కారణంగా కావాలనే ఈ ప్రమాదానికి తలపెట్టి ఉండవచ్చని అనుమా నిస్తున్నామని ఆరోపించారు.కాలనీకి సంబంధించి కొంత మందితో తలెత్తిన విభేదాల నేపథ్యంలో న్యాయ స్థానంలో కేసు నడుస్తోందని, దీనికి సంబం ధించి విభేదాలకు సంబంధించి ప్రత్యర్థుల నుండి తమకు మంగళవారం నోటిసు వచ్చిందని, నోటీసు వచ్చిన మరుసటి రోజే ఈ ప్రమాదం జరగి దంటే అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. అసోసియేషన్‌కు సంబంధిం చిన విలువైన పత్రాలు సైతం ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయన్నారు.



## ముస్లింలకు రంజాన్ తోఫాలు అందజేత

**ప్రజాపక్షం/చర్లపల్లిః** పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా ఎఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని మజీద్ ఈ మహ్మదీయ మసీద్ అధ్యక్షులు లయన్ రియాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అందించే తోపలను ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లీం సోదరు లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నాబ్ ఇక్బాల్, మహమ్మద్ గౌసుద్దీన్, సెక్రటరీ గణిప్ప, వైస్ ప్రెసిడెంట్ యూసఫ్, సలీంఖాన్, శైఖు, బషీర్, జమీల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాలు నిర్మాణ పనులు పరిశీలన

**ప్రజాపక్షం/చర్లపల్లిః** కాప్రా డివిజన్ గాంధీ నగర్‌లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాలు పనులను మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ బుధవారం పరిశీలిం చారు. ఫంక్షన్ పనులను త్వరితగ తిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పూర్ణయాదవ్, కాప్రా సీనియర్ నాయకులు జి.సత్యనారాయణ, టి.శ్రీహరి, టిల్లు యాదవ్, తదితరులు పాల్గొన్నారు



# హెచ్ సిటీ పనులు వేగవంతం చేయాలి

### సిఎంసి కమిషనర్ జి.సృజన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హెచ్ సిటీ పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సిఎంసి)కమిషనర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సిఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం కమిషనర్ హెచ్ సిటీ ప్రాజెక్టు పనులపై కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూస్వాధీనం ప్రక్రియను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ భూసేకరణ అధికారులను ఆమె ఆదేశించారు.

ఈ సందర్భంగా ట్రిబుల్ ఐటి జంక్షన్, ఖాజాగూడ జంక్షన్ వద్ద డిఎల్‌ఎఫ్ నుంచి బిహెచ్ఇఎల్ వరకు నిర్మించనున్న ఫ్లైఓవర్ పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేసేలా ప్రాజెక్ట్ ఇంజనీర్లు షెడ్యూల్ సిద్ధం చేయాలని సూచించారు. జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు టౌన్ ప్లానింగ్ విభాగంతో సమన్వయం చేసుకుని ప్రభావిత ఆస్తులను ఈ నెల చివరినాటికి ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ విభాగానికి స్వాధీ నం చేయాలని తెలిపారు. భూ నిర్వాసితులతో చర్చించి టిడిఆర్‌లకు అంగీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఇంజనీరింగ్ విభా గం పనుల పురోగతిని వేగవంతం చేసి జూన్ 2026 నాటికి గరిష్టంగా పనులను పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. పనుల పురోగతిపై పిఇఆర్‌టి చార్ట్ సమర్పించి నిర్ణయించిన సమయపట్టికను కచ్చితంగా పాటించాలన్నారు. చెరువులలో ఉన్న నీటిముల్లు మొక్కలను పూర్తి గా తొలగించాలని, వచ్చే జూన్ నాటికి ఏ చెరువులోనూ అవి ఉండకూడదని స్పష్టం చేశా రు. శ్మశానవాటికల అభివృద్ధి, పార్కులు, వీధి దీపా లు, ఫుట్‌పాత్‌ల శుభ్రత వంటి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.

# భూగర్భ జలవనరులను పరిరక్షించుకోవాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జలవనరులను కాపాడుకోవటమనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. కేంద్ర భూగర్భ



జల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖ నదీ జలాల అభివృద్ధి, గంగా పునరుజ్జీవ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో భూగర్భ జలాలను సంరక్షించుకొనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఫైజల్ అహ్మద్ మాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తారని, వాటి ఫలితాలు క్షేత్ర స్థాయిలో అమలయ్యే విధంగా జిల్లాలోని సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు కృషి చేయాల్సి ఉంటుందన్నారు. వివిధ కారణాల వల్ల భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయని, వాటిని కాపాడుకోనేందుకు ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, తదితర నిర్మాణాల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిజిడబ్ల్యుబి శాస్త్రవేత్త డాక్టర్ పండిట్ మధునూర్ మాట్లాడుతూ సాంకేతికపరంగా భూగర్భ జలాలను ఏ విధంగా కాపాడుకోవ టం, వీటికి ఎదురయ్యే సమస్యల ను అధిగమించుకొనే అంశాలపై ఈ కార్యక్రమంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సుధీర్‌బాబు, మాధవ్, ఆమన్ జైన్, రాంబాబు, యాదయ్య, భూగర్భ జల శాఖకు చెందిన అధికారులు సత్యనారాయణ, వంశీకృష్ణ, కార్తిక ప్రియ, కమల కుమారి, కార్తిక్, రాకేష్, పవన్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావు, ఇతర సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలను తొలగించండి.. మురికి కాలువను అభివృద్ధి చేయండి..

- ✻ అనుమతులు లేకుండా నిర్మాణపు పనులు
- ✻ వెల్లడించిన జీడిమెట్ల ఐలా కమిషనర్ శ్రీవాణి



**ప్రజాపక్షం/నిజాంపేట్ః** మురికి కాలువపై యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వరద నీరు సజావుగా వెళ్లేందుకు గతంలో మురికి కాలువ స్థానంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్‌లను నిర్మించారు. కాని భూముల ధరలకు రెక్కలు రావడంతో మురికి కాలువను సైతం కొందరు ప్రబుద్ధులు మింగేస్తున్నారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఫేజ్ 3లో ప్లాట్ నంబరు 179లో ఓ వ్యక్తి నిర్మాణాన్ని చేపట్టారు. సుమారు పది ఫీట్ల పొడవుతో ప్రక్కనే ఉన్న మురికి కాలువను కబ్జా చేసి యథేచ్ఛగా నిర్మాణాన్ని చేపట్టారు. ఇట్టి విషయంపై భగత్ సింగ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సలీముద్దీన్, మన్నన్‌లు వరుసగా అధికారులకు ఫిర్యాదు చేశారు. ముందుగా హైడ్రాకి ఫిర్యాదు చేయగా వెంటనే అధికారులు కాలువకు హద్దులను ఏర్పాటు చేశారు. దీంతో సుమారు ఆరు నెలల పాటు నిర్మాణపు పనులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. కాగా తాజాగా మళ్లీ నిర్మాణపు పనులను మొదలుపెట్టారు. కాలువ స్థలాన్ని ఆక్రమించుకుని యథేచ్ఛగా నిర్మాణాన్ని చేపట్టారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రాళ్లకంచె, హమీద్ బస్తీల నుండి వచ్చే ఈ కాలువ సుభాష్ నగర్ మీదుగా చింతల్ వరకు వెళ్తుంది. వర్షాకాలంలో ఈ కాలువలో ఉవ్వెత్తున వరద నీరు ప్రవహిస్తుంది. వరద నీటి ప్రవాహంతో భగత్ సింగ్ నగర్ బస్తీలోని దాదాపు పది వీధులు పూర్తిగా నీట మునిగిపోతాయి. అయితే ప్రస్తుతం నిర్మించే నిర్మాణంతో పూర్తిగా కాలువ కనుమరుగు అయ్యే ప్రమాదం నెలకొంది. దీని వలన ప్రక్కనే ఉన్న భగత్ సింగ్ నగర్ బస్తీ పూర్తిగా ముంపుకి గురయ్యే అవకాశం నెలకొంది. దీంతో భగత్ సింగ్ నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హైడ్రాతో పాటు జిహెచ్‌ఎంసి, జీడిమెట్ల ఐలా, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బి, సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా నిర్మాణ దారుడు మాత్రం ఏమాత్రం తగ్గకుండా మళ్లీ నిర్మాణపు పనులను చేపట్టడం గమనార్హం. ఆరు నెలలుగా నాలా కబ్జా ఆగినప్పటికీ మళ్లీ తాజాగా నిర్మాణపు పనులు చేపట్టడం వెనుక ఆంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అన్ని విభాగాల అధికారులకు బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు తావిస్తోంది. కాగా బస్తీ వాసులు కుత్బుల్లాపూర్ జోనల్ అధికారులకు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన అధికారులు జీడిమెట్ల ఐలా కమిషనర్ శ్రీవాణి, కొంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్కడికి చేరుకుని కాలువని పరిశీలించారు. ఇక్కడ కాలువ ఉందా లేదా అనే విషయాన్ని జీహెచ్‌ఎంసి అధికారులు తేల్చాలని, అప్పటి వరకు తాము ఏమీ చేయలేమని జీడిమెట్ల ఐలా కమిషనర్ శ్రీవాణి స్పష్టం చేస్తున్నారు. అంతే కాకుం డా ప్రస్తుతం కాలువని ఆనుకుని నిర్మిస్తున్న కట్టడానికి ఎలాంటి అనుమతి లేదని, ఇప్పటికే రెండు నోటీసులను జారీ చేశామని వెల్లడించారు. కాలువ విషయం తేలిన అనంతరం నిర్మాణంపై చర్యలు



తీసుకుంటామని శ్రీవాణి పేర్కొంటున్నారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మురికి కాలువ కబ్జాని అరికట్టాలని, కబ్జా దారునిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరాలి

### కలెక్టర్ దీపక్ తివారి విస్తృత తనిఖీలు



**ప్రజాపక్షం/తాండూరుః** గ్రామాల అభివృద్ధికి అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతి ప్రజాపాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తాండూరు నియోజకవర్గ పరిధి గౌతాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజాపాలనా ప్రగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామ పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవల గూర్చి అధికారులతో సమగ్రంగా చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు.

గ్రామాలఅభివృద్ధి కార్యక్రమాల అమలు వేగంగా, పాదర్శకతతో చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలతో సమన్వయం కలిగి పనిచేయాలని ఆదేశించా రు. గ్రామాభివృద్ధి ప్రజా సేవల మెరుగుదల కోసం సమిష్టింగా పనిచేయాలని సూచించారు. అనంతరం గౌతాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఉపాధ్యాయుడిగా మారి గణితం క్లాస్‌ను బోధించారు. విద్యార్థులచే పాఠాలు చదివించారు. కిచెన్ షెడ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతిలో మురుగు కాలువలను పరిశీంచిన జిల్లా కలెక్టర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్త సేకరణ జరగాలని సంబంధిత అధికారును ఆదేశించారు.

**ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ**

రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివాలి ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఐసియు, డయోగ్నోస్టిక్, బ్లడ్‌బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డు, జనరల్ వార్డులతో పాటు ఐసియు, ల్యాబ్, గర్భిణీలకు చికిత్స అందించే సెంటర్‌ను, మహిళ వార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ఎంతమంది పనిచేస్తున్నారని అడగి తెలుసుకున్నారు. వైద్యులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అత్యవసర సేవ సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి జయసుధ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ ఆనంద్, తహసిల్దార్ తారాసింగ్, ఎంపిడిఒ విశ్వప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

**'ప్రజాపాలన'లో శిక్షణా కార్యక్రమంః**

**వికారాబాద్ః** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12 వ తేదీ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికార్ ఫంక్షన్ హాల్లో సర్పంచ్ లు, మున్సిపల్ వార్డు సభ్యులకు , చైర్మన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అలాగే 99రోజుల కార్యాచరణ ప్రణాళికలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ఉదయం 10గంటల నుండి 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు.



## రంజాన్ ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అనన్య

**ప్రజాపక్షం/వికారాబాద్ :** రంజాన్ ఏర్పాట్లను స్థానిక కౌన్సిలర్ రఘువేందర్, మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన చైర్‌పర్సన్ అనన్య. ఈ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్‌లోని బిజేఆర్ చౌరస్తా నుండి రామయ్య గూడా వరకు ఇటీవల శుభ్రం చేసిన ఓపెన్ డ్రైన్‌ను పరిశీలించారు. 23వార్డులోని అలంపల్లి ఈద్గా వద్ద రంజాన్ పండుగ రోజు జరిగే ప్రత్యేక ప్రార్థనలకోసం చేసే ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలంపల్లి భోనమ్మగుంత దేవాలయ పరిసరాలను పరిశీలించి, ఆయా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. తదుపరి రామ్‌మందిర్ ఎదురుగా, అనంతగిరిరోడ్డులోని లైబ్రరీ పక్కన ఉన్న పబ్లిక్ టాయిలెట్స్‌ను పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. 29వ వార్డులో మిషన్ కాంపౌండ్‌లో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉన్న కిచెన్, ఇతర సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినిలతో పాటుగా భోజనం చేసి మెను ప్రకారం ఆహార పదార్థాలు పండుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ఫాలో కావాలని, బాలికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హాజి ఫాషా, ఏసు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న...

### ఎమ్మెల్యే కెపి వివేకానంద

**ప్రజాపక్షం/నిజాంపేట్ః** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నా రు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల డివిజన్ వైష్ణోయి ఎన్‌క్లేవ్‌లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కుని ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పనలో తనవంతు కృషి చేస్తున్నానని అన్నారు. పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి జీడిమెట్ల డివిజన్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సైతం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వైష్ణోయి ఎన్‌క్లేవ్ అధ్యక్షులు రంగు వెంకటేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంపిఆర్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేశ్, నాయకులు సంపత్ మాధవ రెడ్డి, సిద్ధిరాములు, అనిల్, పలు కాలనీల వాసులు పాల్గొన్నారు.



## పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**ప్రజాపక్షం/కోట్‌పల్లిః** వికారాబాద్ నియోజకవర్గంలోని కోట్‌పల్లి మండలా పరిధిలోని వివిధ గ్రామాలలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుకుంటున్న, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలోని విద్యార్థినులకు సుమారుగా 900 పరీక్ష ప్యాడ్‌లను కోట్‌పల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అనిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎంఎస్ఎంఇ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

**ప్రజాపక్షం/చర్లపల్లిః** చర్లపల్లి పారిశ్రామికవాడలోని సిఐఎ ఆడిటోరియంలో సిఐఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభించిది. గత మూడు రోజులుగా సిఐఎ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎగ్జిబిషన్ బుధవారం ముగిసింది. మూడు రోజులలో ఎగ్జిబిషన్‌ను పలువురు ఇంజనీరింగ్ విద్యార్థులు, వేలాదిమంది పారిశ్రామికవేత్తలు సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 114 స్టాల్స్ ఏర్పాటు చేసిన వారికి సర్టిఫికెట్లు టిఫ్ అధ్యక్షులు కొండవీటి సుధీర్‌రెడ్డి, సిఐఎ అధ్యక్షులు డి. శ్రీనివాస్‌రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ గోవింద్‌రెడ్డి, మాజీ చైర్మన్ హరీష్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మోహన్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఇద్దరికి జీవితఖైదు, జరిమానా

**ప్రజాపక్షం/చర్లపల్లిః** కీసర పోలీస స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధించారు. కీసర ఆహ్మద్ గూడ ఆర్‌జికె కాలనీకి చెందిన ఏ1 బెరా రేణుక(37) తన అక్రమ సంబంధం కొనసాగించేందుకు ఏ2 దేవగౌడ కిషోర్ సహయంతో ఏ1 భర్త బెరా వసంత్‌ను మద్యం తాగించి చేతులు కాళ్లు కట్టి చున్నీతో గొంతు బిగించి 13 ఏప్రిల్ 2019 రోజున హత్య చేశారు. మద్యం సేవించి మృతి చెందినట్లు సృష్టించి కేసును తప్పుదోవ పట్టించడానికి యత్నించారు. కీసర పోలీసు లు సమగ్ర దర్యాప్తు చేసి కోర్టులో సమర్పించిన బలమైన సాక్షాధారాల ఆధారం గా నిందితులు దోషులుగా తేల్చి 10వ తేదీన మేడ్చల్ జిల్లా సెషన్స్ జడ్జి జీవితఖైదు, వెయ్యి రూపాయల జరిమానాను విధించింది.



## ఉపాధి కూలీల సమస్యలపై 16న ధర్నా



ప్రజాపక్షం/వీపనగండ్ల : ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న వీపనగండ్ల తహసీల్దార్ కర్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.బాల్‌రెడ్డి మాట్లాడుతూ 2004లో కమ్యూనిస్టు పార్టీలకు 64 మంది ఎంపిలు ఉండటం వల్ల యుపిఎ 1 ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన నేపథ్యంలో 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి దోహదపడిందన్నారు. రాబోయే ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల విబి – జి రామ్ జీ పథకాన్ని రద్దు చేసి, ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, మాజీ ఉపసర్పంచు సిహెచ్‌వెంకటయ్య, నక్క ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, వెంకన్న గౌడ్, రామకృష్ణ, నవీన్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు వ్యతిరేకంగా 73వ రోజు మోకాళ్లపైన అర్ధనగ్న ప్రదర్శన



ప్రజాపక్షం/ఏదుల : ఏదుల మండలం గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేకంగా 73వ రోజు శాంతియుతంగా నిరసన దీక్ష చేయడంతో పాలకులు స్పందించక పోవడంతో బుధవారం మోకాళ్ల పైన కూర్చోని అర్ధనగ్న ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు దొడ్ల రాములు, రమేష్ యాదవ్, బంకల సునీల కుమార్ నాయకులు అబ్దుల్ మహమూద్, బంకల జాన్, జెట్టి కృష్ణ, సుబ్బారెడ్డి, బంకల స్వామి, కిష్టరాజు, వీరపగా లక్ష్మణ్ , వెంకటయ్య, చెన్నయ్య, దొడ్ల ప్రేమ్ కుమార్, ఎల్లస్వామి, పవన్ మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగే ప్రాజెక్టుపైన ఎందు కు పాలకులు చిత్తశుద్ధి చూపిస్తున్నారు. పేద ప్రజలపై ఎందుకు ఇంత కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారు. మా ఆరు గ్రామాల రైతులు ఆరుగాళం పం డించిన పంటను నాలుగు వ్రేళ్ల నోట్లోకి వెళ్లకుండా మా నోట్లో మట్టి కొట్టే ప్రాజెక్టు మాకు వద్దని తెలియజేస్తూ ప్రాజెక్టు అని ఎవరూ వచ్చిన మా ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతామని హెచ్చరించారు.

## ఇవిఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను త్రైమాసిక తనిఖీలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఇవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీ చేసిన సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఇవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్‌గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమ ంలో డిప్యూటీ సిఇఒ , రాష్ట్ర ఈవియం నోడల్ ఆఫీసర్ బి.హరిసింగ్, అదన పు కలెక్టర్ రెవెన్యూ జె.ఎల్.బి.హరిప్రియ, ఆర్‌డిఒ నవీన్, ఎన్నికల డిటి. జాఫర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 108 జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.రత్నంకు సన్మానం



ప్రజాపక్షం/రేవల్లి : ఆపదలో ఉన్న ప్రతిప్రాణాన్ని కాపాడాలనే తపనతో 24 గంటలు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందిస్తూ గద్వాల, వనపర్తి జిల్లాల ప్రజలకు 108, 102 అంబులెన్స్ సేవల ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడుతున్న రత్నం సేవలు నిజంగా ప్రశంసనీయమని వారు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఆశాకిరణంగా నిలుస్తూ సమాజానికి సేవ చేస్తున్న ఆయన అంకితభావాన్ని గుర్తిస్తూ ప్రేమతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రాణరక్షణ సేవలను ధర్మంగా భావించి నిస్వార్థంగా పనిచేస్తున్న రత్నం సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, ఇలాంటి సేవాభావం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుందని సంస్థ ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జే.మహిమరాజు, జే.సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితులంటే ఎమ్మెల్యేకి చిన్న చూపా?

ప్రజాపక్షం/జడ్చర్ల : శవాన్ని కుక్కలు తింటే కుటుంబాన్ని పరామర్శించే బాధ్యత ఎమ్మెల్యేది కాదా అని దళిత ప్రజాసంఘాలు ఆరోపించారు. వారం రోజుల క్రితం నాగసాల గ్రామానికి చెందిన పోలే భీమేష్ ప్రమాదంలో మరణించడం మార్చురీలో శవాన్ని కుక్కలు పిక్కతినడం? భార్య పిల్లలు బజారున పడడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కావడం అందరికి తెలిసిన విషయమే. సంఘటన జరిగి వారం రోజుల కావస్తున్నా ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వచ్చి పలకరిస్తాడని అనుకున్నాము? కానీ ఎమ్మెల్యే నిన్న జడ్చర్ల వచ్చి భీమేష్ కుటుంబాన్ని పరామర్శించకపోవడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి భీమేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కృష్ణ యాదవ్, కొడుగల్ యాదయ్య, బాలవర్ధన్ గౌడ్, లోకేష్ నాయక్, పి.మురళి, కరాటే శ్రీను, గంగాపూర్ భీమ్ రాజు, మహేష్, ఇంతియాజ్ ఖాన్‌తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకతను జోడిస్తూ మహిళలు ఆర్థికంగా వ్యాపారాభివృద్ధి సాధించాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



ప్రజాపక్షం/కల్వకుర్తి /వెల్దండ /నాగర్‌కర్నూల్ : మహిళలు తమ ఆలోచనలు, సృజనాత్మకతను జోడిస్తూ ఆకర్షణీయమైన ఉత్పత్తులను రూపొందించి ఆర్థికంగా మరింతగా అభివృద్ధి చెందాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కుమార్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నిర్వహణ అమలుపై కలెక్టర్, మున్సిపల్ కమిషన్‌తో ఆరా తీశారు. అనంతరం మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వెస్ట్ మెటిరియల్‌ను వినియోగించి తయారు చేసిన వివిధ రకాల ఆకర్షనీయమైన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు వ్యర్థ పదార్థాలను వినూత్నంగా ఉపయోగించి తయారు చేసిన అలంకరణ వస్తువులు, గృహ వినియోగం వస్తువులు, హస్తకళా ఉత్పత్తులను కలెక్టర్‌కు మహిళలు వివరించారు. ముఖ్యంగా పాత టైర్లను వినియోగంచి ఆకర్షణీయమైన పూల కుండీలు తయారు చేయడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. రంగురంగులుగా అలంకరించి రూపొందించిన ఈ పూల కుండీలు పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి పరిసరాలను అందంగా తీర్చిదిద్దే విధంగా ఉన్నాయని కలెక్టర్ మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ బృంగి రత్నమాల, వైస్ ఛైర్మన్ షాన్‌వాజ్‌ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషన్ ఛైర్మన్ అహ్మద్ హుస్సేన్, మహిళా సంఘాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు బాధ్యయుతంగా విధులు నిర్వర్తించాలి

ప్రభుత్వ విద్యా సంస్థల పరువు తీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కుమార్ అన్నారు. ఇటీవలే గురువుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల పనితీరు బాగలేదని, ఎస్‌టి బాలికల హాస్టల్ పరిస్థితి దయనీయంగా ఉందని స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్య గౌడ్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా స్పందించి ఆయన బుధవారం మండల కేంద్రంలోని ఉన్న పలు విద్యా సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నా డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలని, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి విద్యార్థుల విద్యా అభ్యున్నతికి కృషి చేయాలని, విద్యాసంస్థల్లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే ఉన్నాధికారులు,తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశాలకు సిద్ధం చేయండి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్‌లాల్, జిల్లా పరిషత్ సిఇఓ దేవ సహాయంలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరమ్మ ఇండ్లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, గృహ నిర్మాణ ఎఇలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10383 ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులకు మంజూరు చేయగా ఇప్పటి వరకు 7735 ఇండ్లు గ్రౌండ్ కాగా 2648 ఇందిరమ్మ ఇండ్లను ఎందుకు నిర్మాణ పనులను ప్రారంభించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 తేది వరకు నిర్వహించే సంక్షేమ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చివరి దశ నిర్మాణంలో ఉన్న 2711 ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశాలు జరిగేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి సంగప్ప,డిపిఓ శ్రీరాములు,డిప్యూటి సిఈఓ గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ చట్టంపై దేశవ్యాప్తంగా ఉద్యమం

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



ప్రజాపక్షం/అమరచింత : మహాత్మాగాంధీ జాతీయ ఉ పాధి చట్టం పేరును తీసివేసి విబిజి రామ్ పేరిట ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చే స్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమం చేస్తున్నామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో జాన్‌వెస్లీ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు మార్పుతో రాష్ట్రాలకు అదనంగా భారం పడుతుందని అన్నా రు. వామపక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం ఆ చట్టా న్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విబిజి రామ్ పేరును రద్దు చేసి యధావిధిగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు ఉండేటట్లు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఈ నెల 20 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఉపాధి హామీపై నిరసనలు, ధర్నాలు కలెక్టర్ కార్యాలయ వద్ద ధర్నాలను పిలుపునిచ్చామని ఆయన తెలిపారు.

## పదోతరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ




ప్రజాపక్షం/వనపర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో, వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకురాలు , చైర్మన్ తహాసున్నిసా బేగం సహకారంతో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు, పెన్సిల్, రబ్బర్, షార్పనర్, పౌచ్‌లతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు మెజార్టీ పేద వర్గాలకు చెందిన వారని, వారి చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

కవితమ్మ దీక్షకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి సంఘీభావం




ప్రజాపక్షం/గద్వాల : ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేత అమానుషమని, బాధితులకు తక్షణమే న్యాయం చే యాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు మద్దతు వెల్లువెత్తుతోంది. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరుగుతన్న ఈ దీక్షా శిబిరాన్ని జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ సందర్శించిన తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై అధికార అహంకారాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడి కట్టుకున్న ఇళ్లను ముందస్తు నోటీసులు ఇవ్వకుండా బుల్డోజర్లతో కూల్చివేయడం రాజ్యాంగ విరుద్ధమని బుల్డోజర్లతో కూల్చివేయడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో పెద్దల అక్రమ కట్టడాలని టచ్ చేయని ఈ ప్రభుత్వం, కేవలం పేదలనే లక్ష్యంగా చేసుకుని వారి గూడును చెడగొట్టడం సిగ్గుచేటు అని ఆయన దుయ్యబట్టారు. పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని పేదల గొం తు నొక్కాలని చూస్తే సహించేది లేదని బాధితులకు ఇళ్లు కూల్చిన చోటే మళ్ళీ ఇళ్లు కట్టించి ఇచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కల్వకుంట్ల కవిత, చేస్తున్న ఈ న్యాయపోరాటం లో నడిగడ్డ బిడ్డలు ఎప్పుడూ అండగా ఉంటారని భరో సా ఇచ్చారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, మండల నాయకులు ప్రేమ్ రాజ్, మునెప్ప, దొడ్డెన్న, తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## బయోమెట్రిక్ సమస్య పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ప్రజాపక్షం/గద్వాల రూరల్ : ప్రభుత్వ ఆసుపత్రిలో బయోమెట్రిక్ లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే రెండు రోజుల్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. బుధవారం జి ల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మి క తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగుల తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, వారికి అం దుతున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ రిపోర్టులు, సర్జరీలు వంటి వి వివరం గా తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది ప్రతి రోజు సమయానికి ఆసుపత్రికి హాజరవుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు హాజరు వివరాలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా నమోదు చేయాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది వంద శాతం హాజరు ఉండాలన్నారు. ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గా పనిచేస్తున్న వారు తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలన్నారు. కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయడం లేదని గమనించి, వాటిని వెంటనే సరి చేయించి అన్ని ఫ్యాన్లు పని చేసే లా మరమ్మత్తులు చేయాలన్నారు. ల్యాబ్, రేడియాలజీ, దయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను పరిశీలించి, ల్యాబ్ రిపోర్టులు, ఎమర్జెన్సీ టెస్టులు త్వర గా పూర్తి చేసి రోగులకు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకో గా, కలెక్టర్ వెంటనే స్పందించి రోగులకు ఉన్న ఇ బ్బందులను పరిష్కరించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఆర్‌ఎంఓ హేమలత, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా పాలన ప్రగతి పాలన'పై ప్రజాప్రతినిధులకు శిక్షణ

ప్రజాపక్షం/నారాయణపేట : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు నారాయణపేటలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన నారాయణపేట జిల్లాలోని సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా స్థాయిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి హజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబదుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు, హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

## ఎయిడ్స్ మహమ్మారిని నివారిద్దాం

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : ప్రపంచ దేశాలతో పాటు భాతదేశాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి ఎయిడ్స్ వ్యాధిని నివారిద్దామని ఎంఎల్‌హెచ్‌పి మౌనిక అన్నారు. మండలంలోని కల్వకోలు గ్రామంలో సర్పంచ్ బంట్రోత్ శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి అమె మాట్లాడుతూ రోజురోజుకు హెచ్ఐవి పెరిగిపోతుందని,ప్రపంచంలోనే భారతదేశః హెచ్ఐవి లో రెండవ స్థానంలో నిలిచిందన్నారు.ప్రజలందరు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని వ్యాధి నిర్మూలించలేము కానీ నివారించవచ్చన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని,పరీక్షల్లో ఆడపిల్ల అని తెలిస్తే చంపేస్తున్నారని, ఆడపిల్లలు మానవాళి సృష్టి సంపద అని ఆడపిల్లలను బ్రతకనిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ కుర్మయ్య, ఎఎన్ఎం వెంకటమ్మ,వార్డు సభ్యులు, సిపిఐ గ్రామ కార్యదర్శి సంఘం కృష్ణ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## చిన్నంబావి తై బజార్ వేలానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాపక్షం/చిన్నంబావి : వనపర్తి చిన్నంబావి మండలం లోని చిన్నంబావి గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తై బజార్ హక్కుల వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామపంచాయితీ అధికారులు ప్రకటించారు. గ్రామ సర్పంచ్ దివ్యశ్రీ అనుమతుల మేరకు ఈ వేలం పాటను మార్చి 14, 2026 తేదీన చిన్నంబావి తై బజార్ వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వారు తప్పనిసరిగా రూ.5000 డిపాజిట్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. డిపాజిట్ మొత్తాన్ని మార్చి 13వ తేదీన గ్రామపంచాయితీ కార్యాలయంలో చెల్లించి, పంచాయితీ కార్యదర్శి నుండి అధికారిక రసీదు పొందాలని ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు సమయానికి దరఖాస్తు చేసి వేలంపాటలో పాల్గొనాలని గ్రామపంచాయితీ అధికారులు కోరారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ప్రజాపక్షం/మక్తల్ : కాట్రేవుపల్లి ఎంపి యుపిఎస్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌గా జయలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్య , మండల విద్యాశాఖ అధికారిగా మేఘన, కాంప్లెక్స్ హెచ్‌ఎంగా అఖిల, ప్రధాన ఉపాధ్యాయులుగా వరుణ్, ఉపాధ్యాయులుగా మణివర్ధన్, అరవింద్, ప్రణీత, వనిత, అఖిల, రంజిత్, వెంకటమ్మ, జ్యోతి, కురుమక్క, వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, రమేష్, ప్రవర్ధన్, రాజేష్, పూజిత, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపోర్లలో ఉచిత వైద్య శిబిరం




ప్రజాపక్షం/ఉట్కూర్ : ఉట్కూర్ మండల పరిధిలోని పెద్ద పోర్ల గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బుధవారం సిరి చిన్న పిల్లల హాస్పిటల్, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచు బోయిన్‌పల్లి కాశమ్మ సమక్షంలో గ్రామంలోని చిన్నారులందరికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు నిర్వాహకులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డా.వెంకటేశ్, కృష్ణయ్య, రమేష్, సాలె లక్ష్మ య్య, నరేష్, శివకుమార్ గౌడ్, వెంకట్, శివకృష్ణతో పాటు ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి: విద్యాశాఖాధికారి

ప్రజాపక్షం/కృష్ణ : కృష్ణ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పిఆర్‌టియు టిఎస్ కృష్ణ మండల శాఖ అధ్వర్యంలో 67 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ చేతుల మీదుగా మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం.ఆర్.అజయ్, జిల్లా కార్యదర్శి పి.రాఘవేంద్ర, అసోసియేట్ అధ్యక్షులు అనిల్‌కుమార్, కార్యదర్శి వి.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జి.నాగరాజు, రంగారావు, టి.రేణుక, రేణుకదేవి, అర్చన, లక్ష్మీ , గోపాల్, తదితరులు విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, 100% ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్‌టియు సంఘం అటు ఉపాధ్యాయుల ఇటు విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేసే అతి పెద్ద సంఘం అని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పిఆర్‌టియు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.



## సీసీ రోడ్డు పనుల ప్రారంభం



ప్రజాపక్షం/ వెల్దండ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో (ఎన్ఆర్ఇజిఎస్) మండల కేంద్రంలోని 3వ వార్డులో రూ.5లక్షలతో సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మవెంకటయ్యగౌడ్ వార్డు మెంబర్ కిష్టాలు, పాలక వర్గంతో కలిసి సిసిరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్‌లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నా రహదారి పనులు పూర్తైతే రాకపోకలు సులభమవుతాయని చెప్పారు. అదే విధంగా గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్దున్నా నిధులనూ సద్వినియోగం చేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి,ఉప సర్పంచ్ ఎర్రశ్రీను ముదిరాజు, వార్డు మెంబర్లు ముదిగోండ కవిత రమేష్, గోసుల కొండయ్య, పిల్లి దేవేందర్, రేవెల్లి మానస రాజు, బాదేపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

